# సత్య తెలంగాణ

ప్రజా గొంతుక-తెలుగు దినపత్రిక








ప్రచురణ : హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 328 | ఎడిటర్ : గుజ్జ సత్యం | బుధవారం, ఫిబ్రవరి, 11, 2026 | పేజీలు : 4 | వెల : రూ. 5 /-




## తమిళనాట మళ్లీ 'చిన్నమ్మ' సందడి

### జయలలిత జయంతినాడు కీలక ప్రకటన

చెన్నై: తమిళనాడు రాజకీయాల్లో తన ప్రాబల్యాన్ని మరోసారి నిరూపించుకునేందుకు దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వి.కె. శశికళ సిద్ధమవుతున్నారు. 2026లో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపిక చేసిన నియోజకవర్గాల్లో తన అభ్యర్థులను బరిలోకి దింపాలని ఆమె నిర్ణయించారు. తమిళ రాజకీయాల్లో కొన్నేళ్లుగా ప్రాధాన్యం కోల్పోయిన ఆమె ఈ చర్య ద్వారా తిరిగి క్రియాశీలక శక్తిగా ఎదగాలని ప్రయత్నిస్తున్నారు. శశికళ వర్గీయుల సమాచారం ప్రకారం ముఖ్యంగా దక్షిణ జిల్లాలు, తేవర్ సామాజికవర్గం బలంగా ఉన్న ప్రాంతాల్లో తన పట్టును పరీక్షించుకోవాలని ఆమె భావిస్తున్నారు. తన సోదరుడు వి.కె. దివాకరన్ 2018లో స్థాపించిన ‹అన్నా ద్రావిడర్ కళగం› పార్టీ తరపున ఈ అభ్యర్థులు పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అందులో భాగంగా ఫిబ్రవరి రెండో వారంలో కళ్లకురిచ్చి జిల్లాలో ఓ బహిరంగ సభను నిర్వహించి, కార్యకర్తలను సమీకరించాలని యోచిస్తున్నారు.తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణపై జయలలిత జయంతి అయిన ఫిబ్రవరి 24న శశికళ అధికారిక ప్రకటన చేయనున్నారు.




## తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
- మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా


హైదరాబాద్, (సత్య తెలంగాణ) : తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది.

ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికాను న్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గ చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది.



## వేములవాడ శివరాత్రి ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం


హైదరాబాద్, (సత్య తెలంగాణ) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేములవాడ శ్రీ రాజరా జేశ్వర స్వామివారి మహా శివరాత్రి జాతర మహో త్సవానికి ఆహ్వానించారు. మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిష నర్ హరీష్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు. కలసి ఆహ్వాన పత్రిక అందచేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు-2026' ఆహ్వానం అందజేసారు. ఈ రెండు ప్రాంతాల్లో శివ రాత్రి ఉత్సవాలు విశేషంగా జరుగుతాయి. అందువ ల్ల వీటికి హాజరు కావాలని మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ కోరారు.



## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

### నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ తదితర పార్టీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి10 : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసులు అందజేశారు. అవిశ్వాసం నోటీసులపై 119 మంది ఎంపీలు సంతకాలు చేశారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ ఎంపీలు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలు అవిశ్వాసం నోటీసులపై సంతకాలు చేసేందుకు ఒప్పుకోలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చేందుకు టీఎంసీ నిరాకరించింది. సభలో తాము మాట్లాడేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తాజా బడ్జెట్ సమావేశాల సందర్భంగా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. భారత్-చైనా ఉద్రిక్తతలకు సంబంధించి ఆర్మీ మాజీ చీఫ్ నరవణె అముద్రిత పుస్తకంలోని అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చర్చకు పట్టుబట్టిన నేపథ్యంలో ఎంపీలు నిరసనలకు దిగి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ తీరుపై ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి పూనుకుంది. సాధారణంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆ ప్రకారం బ్జడెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బ్జడెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13న ముగియనున్నాయి.



## మెదక్ జిల్లాలో కలకలం రేపుతున్న.. చిరుత సంచారం

- అల్లాదుర్గం మండలంలో జాతీయ రహదారి పక్కన చిరుత సంచారం
- అధికారులకు సమాచారం అందించిన స్థానికులు
- సమీప తండాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న అటవీ శాఖ అధికారులు

హైదరాబాద్, (సత్య తెలంగాణ) : మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలో చిరుత సంచారం ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. అకోలా - హైదరాబాద్ 161 జాతీయ రహదారి పక్కన ఉన్న అల్లాదుర్గం మండలం ఐబీ చౌరస్తా సమీపంలో సోమవారం రాత్రి చిరుత సంచరిస్తు న్నట్లు పలువురు గుర్తించారు. సర్వీసు రోడ్డుపై తిరుగుతున్న చిరుతను చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ మల్లయ్య,
ఎస్ఐ శంకర్, ఏఎస్ఐ గాలయ్యలు అప్రమత్తమై అటవీ శాఖ అధికారులకు వివరాలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో గొల్లకుంట తండా, గాండ్లబా యితండా, మాందాపూర్, చిల్వేర్ గ్రామాల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు.



## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఆపడం సరికాదు

### వారికి బకాయిలు వెంటనే చెల్లించండి

### సిఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ

హైదరాబాద్, (సత్య తెలంగాణ): రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. 'సీఎం గారూ... మీకు మానవత్వం ఉందా?' అని ప్రశ్నించారు. విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. రిటైర్డ్ అయ్యి రెండేళ్లయినా.. వారి బకాయిలను ఇంకా చెల్లించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 61 మంది విశ్రాంత ఉద్యోగులు తనువు చాలించారని.. వారి చావులకు ఎవరు బాధ్యులని లేఖలో ప్రస్తావించారు. ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులను రాష్ట్ర సర్కార్ ప్రాధాన్యం లేని కేటగిరీలుగా భావిస్తోందా అని బండి సంజయ్ నిలదీశారు. ప్రభుత్వ తీరు తెలంగాణకు మాయని మచ్చ అని విమర్శించారు.

## మహదేవప్ప ఆత్మహత్యపై విచారణ చేయాలి

### మాఫియా రాజకీయాలతోనే ఆత్మహత్య

### కుటుంబ సభ్యులకు బిజెపి నేతల పరామర్శ

హైదరాబాద్, (సత్య తెలంగాణ) : తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, గిరిజన బిడ్డ ఎరుకల మహదేవప్ప ఆత్మహత్య చేసుకొవడం తీవ్ర కలకలం గా మారింది. మాఫియా రాజకీయాలు, అహంకార ధోరణి తట్టుకోలేకే మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పందించారు. మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇది అత్యంత బాధా కరమైన ఘటన అని, మహదేవప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజే శారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపి డికె అరుణతో కలసి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయించాలన్నారు. ఆత్మహత్యకు వేధింపులే కారణమని అన్నారు. ఇదిలావుంటే మహదేవప్పది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ చేసిన హత్య అని ఎంపి డికె అరుణ మండిపడ్డారు.

'ఓటమి భయంతోనే బెదిరింపులు, అరాచకాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని రాళ్లతో కొట్టే పరిస్థితి రాబోతోంది. మా సహనాన్ని పిరికితనంగా భావి స్తారా?.ఎన్నికల తరువాత కాంగ్రెస్‌పై యుద్ధం చేయబోతున్నాం. బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్తాపితం చేసే రోజులొచ్చాయి. మహదేవప్ప ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలి. నిష్పాక్షికంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షాంచాలని ఆమె డిమాండ్ చేశారు.



## బండి వ్యూహం ఫలించేనా..?

హైదరాబాద్, (సత్య తెలంగాణ): తెలంగాణలో. ప్రచారం హోరా హోరీగా ముగిసింది ఇక 66 డివిజన్లు ఉన్న ఖరీంనగర్‌లో ఈసారి కాషాయ జెండా ఎగురవేయాలని ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోకస్ పెట్టారు. ప్రత్యేక శైలిలో ప్రచారంతో ముందుకు సాగుతున్నారు. డివిజన్‌ల వారీగా స్ట్రీట్ కార్నర్ సమావేశాలు ఏర్పాటు చేస్తూ, ప్రజలతో నేరుగా సంబంధం పెంచుకుంటున్నారు. అవినీతి దూరం, నగరాభివృద్ధి హామీలతో ఓటర్లలో నమ్మకాన్ని నింపుతూ, పోటీని తీవ్రతరం చేస్తున్నారు.ప్రతి డివిజన్‌లో బండి సంజయ్ నిర్వహిస్తున్న చిన్న సమావేశాలు ప్రచారానికి కొత్తగా ఉంటున్నాయి. రోడ్డు పక్కనే జరిగే ఈ కార్యక్రమాల్లో ప్రజల సమస్యలను విని, తమ అభ్యర్థులను పరిచయం చేస్తు న్నారు. ఇది పార్టీకి క్షేత్ర స్థాయిలో బలోపేతాన్ని తీసుకువ స్తోంది. సాధారణ ప్రచారాలకు భిన్నంగా, ఈ విధానం ఓటర్లలో సానుకూలతను పెంచుతోందిగెలిచాక అవినీతికి పాల్పడమని అభ్యర్థులు ప్రజల సాక్షిగా ప్రమాణం చేయించడం సంజయ్ ప్రత్యేక ఎత్తు. ఈ చర్య ఓటర్లలో పారదర్శ కత, జవాబుదారీతనం భావాలను రేకెత్తిస్తోంది. ప్రజల ముందు ఇలాంటి ప్రతిజ్ఞలు రాజకీయ విమర్శలకు బలమైన జవాబుగా మారాయి. ఇది పోటీ అభ్యర్థులకు సవాలుగా నిలిచి, బీజేపీ అజెండాను బలపరుస్తోంది.





## ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

- మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య
- ఘటనకు కాంగ్రెస్ కారణమని మండిపడ్డ బిజెపి...
- పార్లమెంటులో ప్రస్తావించిన కిషన్ రెడ్డి, లక్ష్మణ్
- డిజిపి ఆఫీస్ ముట్టడికి బిజెపి శ్రేణుల యత్నంతో ఉద్రిక్తత

హైదరాబాద్, (సత్య తెలంగాణ) : ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి..ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్నఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్భలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ...నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ కార్యాలయం ముందు భారీగా పోలీసులు భారీగా మోహరించారు. ఇకపోతే లోక్‌సభలో కిషన్ రెడ్డి, రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి బెదరింపులకు పాల్పడుతున్నారని, ప్రత్యర్థులు భయంతో వణికేలా చేస్తున్నారని రాజ్యసభలో లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని లోక్‌సభలో కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో డిజిపి ఆఫీస్ ముందు బిజెపి ఆందోళనకు దిగింది. మహదేవప్ప మృతితో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి డీజీపీ ఆఫీసు దగ్గర ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ డీజీపీ ఆఫీసు ముట్టడికి యత్నించింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీసు దగ్గరకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. డీజీపీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు యత్నించారు. బారికేడ్లు దూకేందుకు యత్నించారు.దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.

# “బీసీల ఓటు బీసీలకే: తెలంగాణ రాజకీయ పటంలో మార్పు తీసుకొచ్చే ఐక్య స్వరం”

## మున్సిపల్ ఎన్నికలు బీసీ రాజకీయ చైతన్యానికి పరీక్ష:ఐక్యతే విజయానికి దారి, ఓటే భవిష్యత్తు నిర్మాణానికి ఆయుధం




గుజ్జ సత్యం..
M.Com, BLISc,PGDCA.
Chief Editor - Satyatelangana

తెలంగాణలో గత కొంతకాలంగా మౌనంగా, కానీ మెల్లగా వేగం పెంచుకుంటూ ముందుకు సాగుతున్న ఒక ముఖ్యమైన సామాజిక–రాజకీయ ప్రక్రియ బీసీ ఉద్యమ ప్రస్థానం. ఇది కేవలం ఒక వర్గం కోసం నడుస్తున్న పోరాటం కాదు; ఇది సమాన హక్కుల కోసం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం, మన ఓటు విలువను మనమే గుర్తించుకోవడం కోసం జరుగుతున్న చైతన్య యాత్ర. ఈ ఉద్యమానికి ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు ఒక కీలక మలుపుగా నిలుస్తున్నాయి. “బీసీల ఓటు బీసీలకే” అనే నినాదం ఒక స్లోగన్ మాత్రమే కాదు. ఇది ఒక రాజకీయ సిద్ధాంతం, ఒక సామాజిక




చైతన్యం, ఒక వ్యూహాత్మక ఆలోచన. ఎన్నో దశాబ్దాలుగా బీసీ వర్గాలు జనాభా పరంగా పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, రాజకీయ అధికారంలో మాత్రం తగిన స్థానం పొందలేకపోయాయి. కారణం ఏమిటి? విభజన, పార్టీల మోహం, కులాల మధ్య చిన్నచిన్న తేడాలు, నాయకత్వంపై అవగాహన లోపం. ఈ పరిస్థితిని మార్చడానికి ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు ఒక సువర్ణావకాశం.

ఎందుకంటే మున్సిపల్ స్థాయిలో ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. ఇక్కడి విజయాలు రేపటి అసెంబ్లీ, పార్లమెంట్ రాజకీయాలకు దారి చూపుతాయి. స్థానిక సంస్థల్లో బీసీలు గెలవడం అనేది కేవలం ఒక సీటు గెలవడం కాదు; అది రాజకీయ వ్యవస్థలో ఒక కొత్త సందేశాన్ని ఇవ్వడం.

**ఓటు విలువ:బీసీలకు ఇప్పుడు స్పష్టమవుతోంది**

గతంలో బీసీల ఓటు ఎప్పుడూ ఇతర వర్గాల అభ్యర్థులకు కీలకమైంది. కానీ బీసీలకు మాత్రం అదే ఓటు ద్వారా నాయకత్వం దక్కలేదు. ఈ



విరుద్ధ పరిస్థితి ఎందుకు వచ్చిందో ఇప్పుడు బీసీలు ఆలోచించడం ప్రారంభించారు. మన ఓటు విలువను ఇతరులు అర్థం చేసుకున్నారు, కానీ మనమే అర్థం చేసుకోలేదు. ఒక బీసీ ఓటు కేవలం ఓటు కాదు. అది ఒక సామాజిక శక్తి. ఒక రాజకీయ ప్రభావం. ఒక సామూహిక చైతన్యం. ఈ ఓటు ఒకే దిశగా పడితే, అది ఎన్నికల ఫలితాలను పూర్తిగా మార్చగలదు. ఈ సత్యం ఇప్పుడు తెలంగాణ బీసీ సమాజానికి స్పష్టంగా కనిపిస్తోంది.

**ఐక్యతే అసలు బలం**

బీసీ వర్గాలు అనేక ఉపకులాలుగా విభజించబడ్డాయి.
ఈ విభజన రాజకీయంగా బలహీనతగా మారింది. కానీ ఇప్పుడు “బీసీ” అనే సామూహిక గుర్తింపు బలపడుతోంది. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు రావడం ఈ ఐక్యతకు నిదర్శనం. ఇది పార్టీల రాజకీయాన్ని మించి, వర్గ రాజకీయ చైతన్యాన్ని పెంచే ప్రయత్నం. ఇది కేవలం ఎన్నికల వ్యూహం కాదు; ఇది భవిష్యత్తు రాజకీయ రూపకల్పన.

**మున్సిపల్ ఎన్నికలు:పెద్ద రాజకీయ మార్పుకు బీజం**

ఎవరైనా ప్రశ్నించవచ్చు: “మున్సిపల్ ఎన్నికలు అంత పెద్దవి కావు కదా?” కానీ చరిత్ర చెబుతోంది:స్థానిక సంస్థల్లో వచ్చిన మార్పులు పెద్ద రాజకీయ మార్పులకు దారి చూపుతాయని.

**మున్సిపల్ స్థాయిలో బీసీలు ఐక్యంగా గెలిస్తే :**

- పార్టీలకు బీసీ ఓటు శక్తి తెలుస్తుంది
- టికెట్ల పంపిణీలో బీసీలకు ప్రాధాన్యం పెరుగుతుంది
- భవిష్యత్తులో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లలో బీసీలకు అధిక అవకాశాలు వస్తాయి
- రాజకీయ చర్చల్లో బీసీ అంశాలు ప్రధానంగా మారతాయి

**జనరల్ స్థానాలు:నిజంగా ఎవరివి..?**

జనరల్ సీట్లు అనేవి ఒక వర్గానికి మాత్రమే కాదని ఇప్పుడు బీసీలు స్పష్టంగా చెబుతున్నారు. జనరల్ అంటే అందరికీ. కానీ గతంలో ఆ జనరల్ స్థానాలు కొద్ది వర్గాలకే పరిమితమయ్యాయి. ఇప్పుడు బీసీలు ఆ పరిమితిని చెరిపివేయాలని సంకల్పిస్తున్నారు.
జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ఒక పెద్ద




సందేశం వెళ్తుంది:“జనరల్ సీట్లు నిజంగా అందరికీ.”

**రాజకీయాలకు అతీతంగా బీసీ చైతన్యం**

ఈ ఉద్యమంలో ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే:ఇది పార్టీలకు అతీతంగా సాగుతోంది.ఇది రాజకీయ పార్టీ కోసం కాదు; ఇది సామాజిక న్యాయం కోసం. ఒక పార్టీకి చెందిన బీసీ అభ్యర్థి కాదు; బీసీ అభ్యర్థి అన్న కారణంతో గెలిపించాలనే పిలుపు రావడం ఒక గొప్ప మార్పు. ఇది రాజకీయ సంస్కృతిలో ఒక కొత్త అధ్యాయం.

**విజయాల పరంపర ఎలా మొదలవుతుంది..?**

ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీసీలు ఐక్యంగా ఓటు వేసి గెలిపిస్తే, అది ఒక విజయంతో ఆగదు. అది విజయాల పరంపరకు నాంది అవుతుంది.

1. స్థానిక సంస్థల్లో బలమైన ప్రాతినిధ్యం
2. జిల్లా స్థాయిలో రాజకీయ ప్రభావం
3. రాష్ట్ర స్థాయిలో టికెట్ పంపిణీపై ప్రభావం
4. జాతీయ స్థాయిలో బీసీ అంశాల ప్రాధాన్యం




**ఈ శ్రేణి విజయాలు ఒకే ఓటు నుంచి మొదలవుతాయి.**

**ఓటు :ఒక ఆయుధం**

ప్రజాస్వామ్యంలో ఓటు ఒక శక్తివంతమైన ఆయుధం. కానీ అది చైతన్యంతో వాడినప్పుడే ఫలితం ఇస్తుంది. ఈసారి బీసీలు తమ ఓటును చైతన్యంతో వాడాలని నిర్ణయించుకుంటున్నారు. **ఇది భావోద్వేగంతో కాదు;** ఇది వ్యూహంతో. ఇది కోపంతో కాదు; ఇది అవగాహనతో.

**భవిష్యత్తు తరాలకు ఒక మార్గం**

ఇప్పుడు తీసుకునే ఈ నిర్ణయం రేపటి తరాలకు ఒక మార్గదర్శకంగా ఉంటుంది. రాజకీయాల్లో బీసీల ప్రాతినిధ్యం పెరిగితే, భవిష్యత్తులో యువతకు మరిన్ని అవకాశాలు వస్తాయి. ఇది కేవలం ఈ ఎన్నికలకే పరిమితం కాదు; ఇది రాబోయే దశాబ్దాల రాజకీయ దిశను నిర్ణయిస్తుంది.

**ముగింపు: ఒక చారిత్రాత్మక అవకాశం**

తెలంగాణలో ప్రస్తుతం బీసీ ఉద్యమం ఒక చారి త్రాత్మక దశలో ఉంది. ఈ దశలో మున్సిపల్ ఎన్నిక లు ఒక కీలక పరీక్ష. ఈ పరీక్షలో బీసీలు ఐక్యంగా నిలబడితే, అది తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుంది.
“బీసీల ఓటు బీసీలకే” అనే నినాదం కేవలం మాటల్లో కాకుండా ఓటింగ్ బూత్ వద్ద ఆచరణలోకి వస్తే, అది ఒక కొత్త రాజ కీయ యుగానికి శ్రీకారం చుడుతుంది. మన ఓటు మన గౌరవం. మన ఓటు మన భవిష్యత్తు. మన ఓటు మన రాజకీయ హక్కు. ఈసారి ఆ ఓటు ఒకే దిశగా పడాలి:బీసీల ఐక్యత దిశగా. అదే విజయాల పరంపరకు ఆరంభం. అదే తెలంగాణ రాజకీయ పటంలో బీసీల సుస్థిర స్థానం.

---

# Vitiligo వల్ల తెల్ల మచ్చలు పెరుగుతున్నాయా..?

## ఇక భయపడాల్సిన అవసరం లేదు.

## సరైన చికిత్సతో నియంత్రణ సాధ్యం అంటున్నారు వైద్యులు..!

చర్మంపై తెల్ల మచ్చలు కనిపించడం చాలా మందిలో ఆందోళనకు కారణమవుతోంది. ముఖ్యంగా యువత మరియు మహిళల్లో ఈ సమస్య ఆత్మవిశ్వాసాన్ని తగ్గించి, సామాజికంగా ఇబ్బందులు కలిగిస్తోంది. వైద్యుల ప్రకారం, ఇది సాధారణ చర్మ సమస్య కాకుండా Vitiligo (ల్యూకోడెర్మా) అనే చర్మ వ్యాధి లక్షణం కావచ్చు.
Vitiligo అనేది శరీరంలోని మెలనిన్ తగ్గిపోవడం వల్ల చర్మంపై తెల్లటి మచ్చలు ఏర్పడే సమస్య. ఇది అంటువ్యాధి కాదు, ఒకరి నుండి మరొకరికి వ్యాపించదు. అయినప్పటికీ, చాలామంది అవగాహన లేక భయపడుతూ సరైన చికిత్స తీసుకోకుండా ఆలస్యం చేస్తున్నారు.
చాలా సందర్భాల్లో క్రీములు లేదా తాత్కాలిక మందులు వాడినా పూర్తి ఫలితం కనిపించకపోవచ్చు.




అందుకే మూల కారణాన్ని గుర్తించి చికిత్స చేయడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. వైద్యుల అభిప్రాయం ప్రకారం, సురక్షితమైన మరియు సహజమైన హోమియోపతి చికిత్స ద్వారా చర్మ రంగు సమతుల్యతను క్రమంగా పునరుద్ధరించి ఎఱఅశ్రీఅస్త్రశీ నియంత్రణ సాధ్యమవుతుంది.
హైదరాబాద్‌లో విశ్వసనీయ వైద్య సేవలు అందిస్తున్న సత్యం హోమియోపతి క్లినిక్, 30 సంవత్సరాలకు పైగా అనుభవంతో ఎఱఅ–శ్రీఅస్త్రశీ మరియు ఇతర చర్మ సంబంధిత సమస్యలకు ప్రత్యేక చికిత్స అందిస్తోంది. ఇప్పటివరకు 200కి పైగా రోగులు విజయవంతంగా చికిత్స పొందినట్లు క్లినిక్ వైద్యులు తెలిపారు.
ఈ చికిత్స ద్వారా: – తెల్ల మచ్చల వ్యాప్తి తగ్గింపు. – చర్మ రంగు క్రమంగా మెరుగుదల.
– మందుల దుష్ప్రభావాలు లేకుండా సహజ చికిత్స. – దీర్ఘకాల ఫలితాలు – వంటి ప్రయోజనాలు పొందవచ్చు.
చర్మంపై తెల్ల మచ్చలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ముందస్తు చికిత్సతో మెరుగైన ఫలితాలు పొందవచ్చు.

**సంప్రదించవలసిన చిరునామా:**
- సత్యం హోమియోపతి క్లినిక్ -- కొత్తపేట, అబిడ్స్
- 9121218585
www.sathyamhomeopathy.com

---

# తెలంగాణలో తగ్గిన రిజిస్ట్రేషన్లు



హైదరాబాద్, : తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఆదుకోవడానికి మార్కెట్ విలువల పెంపును నిలిపివేసినా, ఆ రంగం ఇంకా గడ్డు పరిస్థితుల్లోనే ఉంది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల సంఖ్య సుమారు 50,000 తగ్గింది. గత ఏడాది 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా... ఈసారి 12.50 లక్షలకే పరిమితమయ్యాయి. అయితే... రిజిస్ట్రేషన్లు తగ్గినా ఆదాయం రూ. 11,100 కోట్లకు పెరగడం విశేషం. హోమ్ లోన్ల కోసం రైతులు ఆస్తి విలువను ఎక్కువగా చూపడమే దీనికి కారణం. అయినప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల వార్షిక ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ప్రస్తుతం అధికారులకు పెద్ద సవాలుగా మారింది.తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు మార్కెట్ విలువల సవరణను తాత్కాలికంగా నిలిపివేయడం.. బిల్డర్లలో మనోధైర్యాన్ని నింపేలా సానుకూల నిర్ణయాలు తీసుకోవడం వంటి అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సంక్షోభం నుండి పూర్తిగా బయటపడలేదని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిపార్ట్ మెంట్ తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుత 2025 –26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) ఆస్తుల రిజిస్ట్రేషన్ల సంఖ్య ఆందోళనకరంగా తగ్గింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 50,000 రిజిస్ట్రేషన్స్ తక్కువగా నమోదయ్యా యి. గత ఏడాది డిసెంబర్ నాటికి 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా.. ఈసారి ఆ సంఖ్య 12.50 లక్షలకు పడిపోయింది. ఇందులో నివాస, వాణిజ్య ప్రాంతాల రిజిస్ట్రేషన్లతో పాటు వివాహ నమోదులు, మ్యుటేషన్లు కూడా ఉన్నాయి.రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గినప్పటికీ.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. గత ఏడాదిఇదే సమయానికి రూ. 10,500 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ. 11,100 కోట్లు సమకూరాయి. అయితే.. ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల భారీ ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ఇప్పుడు క్లిష్టంగా మారింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మొత్తం రూ. 14,230 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత లక్ష్యాన్ని చేరుకోవాలంటే మిగిలిన మూడు నెలల్లో సుమారు రూ. 7,800 కోట్లు వసూలు చేయాల్సి ఉంటుంది.. ఇది దాదాపు అసాధ్యమని అధికారులు భావిస్తున్నారు.
ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, సెప్టెంబర్ , నవంబర్ నెలల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు ఆశాజనకంగా సాగాయి. మిగిలిన నెలల్లో వృద్ధి మందగించిందని సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యంగా డిసెంబర్ నెలను ‘పేలవమైన పనితీరు’ ఉన్న నెలగా అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో 1.15 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. ఈ ఏడాది కేవలం 1లక్ష మాత్రమే నమోదయ్యాయి.

---

## మార్కెట్ ను ముంచెత్తుతున్న..

# నకిలీలలు

మహబూబ్ నగర్: మార్కెట్లో కల్తీ వంట నూనె విక్ర యాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అత్యుత్తమ బ్రాండ్ల పేరుతో మార్కెట్లోకి వస్తున్న వంట నూనెలను ప్రజలు వినియోగిస్తూ అస్వస్థతను కొనితెచ్చుకుం టున్నారు. సాధారణ పప్పులు, ఇతర పదార్థాలతో పాటు వంట నూనెలను కూడా కల్తీ చేస్తున్నారు. గజ్వేల్ ప్రాంతంలో ఏళ్ల తరబడిగా ప్రముఖ బ్రాండ్లకు చెందిన వంట నూనెలను కల్తీ చేస్తూ వ్యాపారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. అధిక లాభాలను ఆర్జించడానికి నూనెలలో ఇతర నూనెలు పదార్థాలు కలుపుతూ కల్తీ చేయడమే కాకుండా ప్రముఖ కంపెనీల కవర్లను ముద్రించి వాటి ద్వారా కల్తీ వంట నూనెలను విక్రయిస్తున్నారు.ముఖ్యంగా ఓ ప్రముఖ కంపెనీ పేరుతో ప్రచారంలో ఉన్న పొద్దు తిరుగుడు విత్తనాలతో తయారు చేసిన వంట నూనెలను పత్తి గింజల నూనెతో కలిపి విక్రయిస్తున్నారు. ఈ కల్తీ నూనెను సాధారణంగా వంటలకు విక్రయించిన సమయంలో ఎలాంటి తేడా కనిపించడం లేదు. మాంసాహారం కానీ, తిను బండారాలు కానీ ఎక్కువగా వేయించిన ప్పుడు ఆ పదార్థాలు, నూనె కూడా పత్తి గింజల నూనె మాదిరిగా వాసన వస్తున్నాయి. కొనుగోలుదారులు కిరాణా దుకాణం యజమానులను అడిగిన సందర్భంలో డీలర్ ను సంప్రదించాలని సూచిస్తున్నారు.సంబంధిత డీలర్లు మాకు ఎలాంటి సంబంధం లేదంటూ, నూనె ప్యాకెట్లపై ఉండే కంపెనీ అడ్రస్ ను సంప్రదించాలని సూచిస్తూ చేతులెత్తేస్తున్నారు.

Editor, Printar, Publishar and Owned by Gujja Sathyam, 105/A Pavani Kamal Building Opp.SBI ,Gunfoundry, Hyderabad, Telangana - 01. Cell. 9248018435